ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 09.08.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆకాశవాణిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ప్రారంభంచిన దగ్గరి నుంచి 34 కోట్ల రూపాయలకు పైగా ఆదాయాన్ని కార్యక్రమం ఆర్జించింది.
2. రాఖీ పండుగ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.
3. 4.5 కి.మీ పొడవైన ఆసియాలోనే అతిపెద్ద సరుకు రవాణా రైలు 'రుద్రాస్త్ర' ట్రయల్ రన్‌ను భారత రైల్వే విజయవంతంగా నిర్వహించింది.
4. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈ రోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

-------------------------

**RS - MANN KI BAAT**

ఆకాశవాణిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ప్రారంభం అయిన దగ్గరి నుంచి 34 కోట్ల రూపాయలకు పైగా ఆదాయాన్ని ఆ కార్యక్రమం ఆర్జించింది. నిన్న రాజ్యసభలో కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ విషయం తెలిపారు. ప్రతినెల రేడియో ఎపిసోడ్ల ద్వారా, విద్య, ఆరోగ్యం, పర్యావరణం, ఆవిష్కరణ, సామాజిక సేవ వంటి రంగాలలో ప్రభావవంతంగా కృషి చేస్తున్న భారతీయుల స్ఫూర్తిదాయక కథలను ప్రధానమంత్రి ఈ కార్యక్రమంలో పంచుకుంటారని ఆయన అన్నారు. ఆకాశవాణిలో ప్రసారమయ్యే ఈ కార్యక్రమాన్ని అత్యధిక మంది శ్రోతలు వింటారని, ఆకాశవాణి జాతీయ, ప్రాంతీయ నెట్‌వర్క్ లో ప్రత్యక్ష ప్రసారం అవుతుందని

మురుగన్ వివరించారు. అలాగే ఈ కార్యక్రమం దూరదర్శన్ జాతీయ, ప్రాంతీయ భాషా ఛానెళ్లలో ప్రసారం అవుతుందని చెప్పారు. యూట్యూబ్, OTTతో సహా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో 'మన్ కీ బాత్' కార్యక్రమం వీక్షకుల భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందని మురుగన్ తెలిపారు.

**NSD**

------------------------

**REV. PM-PUTIN**:

ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో సవివరంగా సంభాషించారు. ఇటీవల ఉక్రెయిన్ కి సంబంధించిన పరిణామాల గురించి పుతిన్ నరేంద్ర మోడీకి వివరించారు. ఇరువురు నాయకులు ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిని సమీక్షించి భారత్, రష్యాల ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు అంగీకరించారు. 23వ భారత రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సుకు హాజరయ్యేందుకు భారత్ కు రావాల్సిందిగా ప్రధానమంత్రి పుతిన్ ను ఆహ్వానించారు.

**NSD**

------------------------

**PREZ-RAKHI WISH**:

రాఖీ పండుగ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రక్షాబంధన్ పండుగ సోదర సోదరీమణుల మధ్య పరస్పర ప్రేమ, విశ్వాసానికి ప్రతీకని ఆమె తన సందేశంలో పేర్కొన్నారు. సమాజంలో సామరస్యాన్ని సమైక్యత భావాన్ని ఈ పండుగ పెంపొందిస్తుందని అన్నారు. మనదేశంలో సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించేందుకు ఇదొక అవకాశం అని, నైతిక విలువలను కాపాడి, మహిళల హక్కులు కాపాడే వారిని గౌరవించేందుకు ఈ పండుగ జరుగుతుందని రాష్ట్రపతి అన్నారు.

**NSD**

------------------------

**GOVT-TOMATO PRICE**

దేశవ్యాప్తంగా టమోటాల రిటైల్ ధరలు పెరగడానికి డిమాండ్-సరఫరా అసమతుల్యత లేదా ఉత్పత్తి కొరత కాదని, తాత్కాలికంగా ఎక్కడ పంటను అక్కడే నిలిపివేయడం వల్ల టమాట ధరలు పెరిగాయని ప్రభుత్వం తెలిపింది. జూలై చివరి వారం నుండి దేశంలోని ఉత్తర, వాయువ్య ప్రాంతాలలో భారీ వర్షాల కారణంగా ఢిల్లీలో టమోటా ధరలు కిలో 73 రూపాయలకు పెరిగాయని, కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ తెలిపింది. గత వారంలో ఢిల్లీలోని ఆజాద్‌పూర్ మండిలో రోజువారీ టమోట రాకపోకలు కోలుకోవడంతో రిటైల్ ధరలు తగ్గడం ప్రారంభించాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. చెన్నై, ముంబై వంటి ప్రధాన నగరాల్లో టమోట ధరల పెరుగుదల కనిపించలేదని మంత్రిత్వ శాఖ తెలిపింది. చెన్నైలో టమోటాల ధర కిలోకు 50 రూపాయలు ఉండగా, ముంబైలో కిలోకు 58 రూపాయలు ఉంది.

**NSD**

------------------------

**EDUCATION- MENTAL HEALTH**

ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థుల మానసిక ఆరోగ్యం, ఆత్మహత్యల నివారణ కోసం జాతీయ టాస్క్ ఫోర్స్ ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. క్యాంపస్ వాతావరణం, బాధలకు మూలాలు, వ్యవస్థాగత వివక్షత, విద్యార్థుల శ్రేయస్సును మెరుగుపరచడానికి సూచనలు కోరటం మొదలైన విస్తృత శ్రేణి ఇతివృత్తాలపై ఆన్‌లైన్ సర్వే ప్రశ్నాపత్రాలను ఈ పోర్టల్ రూపొందిస్తుంది. మాజీ న్యాయమూర్తి రవీంద్ర భట్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ టాస్క్ ఫోర్స్, ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థుల శ్రేయస్సును మెరుగుపరచడానికి, ఆత్మహత్యలను నివారించడానికి సమగ్ర సిఫార్సులను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

**NSD**

------------------------

**CABINET BRIEFING:**

ప్రధానమంత్రి ఉజ్వల యోజన వినియోగదారులకు లక్షిత సబ్సిడీలను 2025-26 సంవత్సరానికి కూడా కొనసాగించాలని కేంద్ర కాబినెట్ నిర్ణయించింది. 12 వేల కోట్ల అంచనా వ్యయంతో ఈ సబ్సిడీలు కొనసాగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించినట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో విలేకర్లకు చెప్పారు. 10 కోట్ల 33 లక్షల ఇళ్ళను ఈ పథకం కింద గుర్తించాలని ప్రభుత్వం 14.2 కిలో గ్రాముల సిలిండర్ కు ఏడాదికి తొమ్మిది రీఫిల్స్ వరకు లక్షిత సబ్సిడీ కింద 300 రూపాయల చొప్పున ప్రభుత్వం ఇవ్వనుంది. మూడు ప్రభుత్వ రంగ మార్కెటింగ్ సంస్థలైన ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్తాన్ పెట్రోలియం సంస్థలకు 30 వేల కోట్ల రూపాయలకు ప్రభుత్వం పరిహారాన్ని కూడా ఆమోదించింది.

**S/B- Ashwini Vaishnaw**

**NSD**

------------------------

**REV. RAILWAYS-TRAIL RUN**

4.5 కి.మీ పొడవైన ఆసియాలోనే అతిపెద్ద సరుకు రవాణా రైలు 'రుద్రాస్త్ర' ట్రయల్ రన్‌ను భారత రైల్వే విజయవంతంగా నిర్వహించి ఒక మైలురాయిని అధిగమించింది. ఉత్తరప్రదేశ్‌లోని చందౌలిలోని గంజ్‌ఖ్వాజా రైల్వే స్టేషన్ నుండి జార్ఖండ్‌లోని గర్వా వరకు గంటకు సగటున 40.50 కి.మీ వేగంతో 209 కి.మీ దూరాన్ని 5 గంటల 10 నిమిషాల్లో ప్రయాణించి ట్రయల్ రన్ ముగించారు.  తూర్పు మధ్య రైల్వేలోని పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ డివిజన్ నుండి ధన్‌బాద్ డివిజన్‌కు సరుకు రవాణా కోసం ఇప్పుడు సరుకు రవాణా రైళ్లను పంపుతామని డివిజనల్ రైల్వే మేనేజర్ ఉదయ్ సింగ్ మీనా తెలిపారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ట్రయల్ రన్ వీడియోను సామాజిక మాధ్యమం వేదికపై పంచుకున్నారు.

**NSD**

------------------------

**ECI-RAHUL GANDHI CLAIMS**

దొంగ ఓట్లు పడుతున్నాయని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను భారత ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది. విలేకరుల సమావేశంలో ఆయన లేవనెత్తిన అంశాలపై డిక్లరేషన్‌పై సంతకం చేయాలని లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని ఎన్నికల కమిషన్ కోరింది. రాహుల్ గాంధీ గనుక డిక్లరేషన్‌పై సంతకం చేయకపోతే, ఆయన చెబుతున్న విశ్లేషణను తానే నమ్మడం లేదని, అసంబద్ధమైన ఆరోపణలు చేస్తున్నారని అనుకోవాల్సి వస్తుందని సామాజిక మాధ్యమ పోస్ట్ లో ఈసీఐ పేర్కొంది. 2024 లోక్‌సభ ఎన్నికలలో ఓటర్ల జాబితాను తయారు చేస్తున్నప్పుడు, ప్రజాప్రాతినిధ్య చట్టం కింద 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో కాంగ్రెస్ చాలా అరుదుగా అప్పీళ్లు దాఖలు చేసిందని ఈసీఐ స్పష్టం చేసింది.

**NSD**

-------------------------

**IMD-WEATHER**

అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈ రోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, గిల్గిట్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరిలలో కూడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. అస్సాం, సిక్కిం, మేఘాలయతో సహా ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే రెండు నుండి మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని IMD తెలిపింది. కొంకణ్, గోవా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, తూర్పు రాజస్థాన్, కర్ణాటక, జార్ఖండ్‌లలో ఈ రోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది.

**NSD**

-------------------------

**BANDI SANJAY**

తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ హయాంలో అక్రమ ఫోన్ టాపింగ్ కేసు పైన సిబిఐ దర్యాప్తు జరిపించాలని కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందం ప్రస్తుతం జరుపుతున్న దర్యాప్తు పైన తనకు నమ్మకం లేదని ప్రకటించారు. నిన్న హైదరాబాదులో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారుల ఎదుట హాజరైన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫోన్ టైపింగ్ కేస్ లో ఆయన తన వాంగ్మూలం ఇచ్చారు.

**DESK**

------------------------

## GOVT-TOMATO PRICE

The Government has said that the retail prices of tomatoes have spiked across the country due to temporary localised factors rather than any fundamental demand-supply imbalance or production shortfall. Consumer Affairs, Food and Public Distribution Ministry said that in Delhi, the tomato prices soared to 73 rupees per kilogram due to heavy rainfall in the northern and north-western regions of the country since the last week of July. It added that this weather-related disruption caused prices to spike to as high as 85 rupees per kg by the end of July. The Ministry said, with the recovery and stabilisation of daily arrivals at the Azadpur mandi over the past week, retail prices have begun to decline. The Ministry said that major cities like Chennai and Mumbai have not witnessed a similar price surge. The price of tomatoes in Chennai stood at 50 rupees per kg, while in Mumbai at 58 rupees per kg. At present, the all-India average retail price of tomato is 52 rupees per kg, which is still lower than 54 rupees per kg last year. It further informed that the higher production of onion and potato over the previous year ensured sufficient supply, along with government buffer stock and continued price stability.

## REV. RAILWAYS-TRAIL RUN

The Indian Railway has achieved a new milestone by successfully conduct a trial run of Asia's largest, a 4.5 km long freight train 'Rudrastra'. The

trial run was conducted from the Ganjkhwaja railway station in Chandauli, Uttar Pradesh to Garhwa in Jharkhand covering a distance of 209 km in 5 hours 10 minutes at an average speed of 40.50 km per hour. Divisional Railway Manager (DRM) Uday Singh Meena said now freight trains will be sent from The Pandit Deendayal Upadhyaya Division (DDU) of East Central Railway to the Dhanbad Division for quick loading and transportation of goods.

The Railways Minister Ashwini Vaishnaw also shared a video of the trial run and said Rudrastra is Bharat's longest freight train of 4.5 km long. Rudrastra is Asia's longest freight train, which will make freight transportation and loading quick. This will not only save resources but also time. Mr Meena said Rudrastra was prepared by adding three long haul (two goods trains each) racks. A total of 345 wagons were included in it, with 72 tonnes of goods loaded in one empty wagon. He informed that two engines were attached in front and one with each rack after every 59 bogeys. In all, seven engines were used. One rack had 59 bogeys. He said in a way, five goods trains were lined up one after the other with the first goods train having two engines.

**RS - MANN KI BAAT**

Prime Minister Narendra Modi's Mann ki Baat programme on Akashwani has generated over 34 crore rupees revenue since its inception. Minister of State for Information and Broadcasting Dr L Murugan said this in a written reply in Rajya Sabha Yesterday. He said that through these monthly radio episodes, the Prime Minister shares inspiring stories of Indians doing impactful work in areas such as education, health, environment, innovation, and social service. Mr Murugan said a large segment of the audience engages by listening to the programme on Akashvani, which broadcasts it live across its national and regional network. Simultaneously, the programme is telecast on various Doordarshan national and regional language channels. He said, there is significant Expansion in Audience Engagement for 'Mann Ki Baat' on Digital Platforms Including YouTube and OTT. Mr Murugan said, Prime Minister Narendra Modi's Mann Ki Baat continue to lead as a national platform showcasing grassroots achievers and inspiring citizen participation in nation-building.

**EDUCATION- MENTAL HEALTH**

The National Task Force on Student Mental Health and Suicide Prevention in Higher Educational Institutions has launched its dedicated website today.The portal hosts structured online survey questionnaires, designed to collect anonymous and confidential inputs on a wide range of themes including campus environment, sources of distress and systemic discrimination and Suggestions for improving student wellbeing. Constituted under the Chairmanship of Former Justice Ravindra Bhat, the Task Force aims to develop comprehensive recommendations to improve student wellbeing and prevent suicides in Higher Education Institutions.The National Task Force appealed to all stakeholders and the State Nodal Officers appointed for this initiative to actively participate in the process by responding to the surveys in large numbers. The diversity of views and lived experiences collected through this participatory process will play a critical role in shaping the final recommendations of the Task Force.

Secretary, Department of Higher Education, Dr Vineet Joshi said that the Department of Higher Education is extending all possible support to the Task Force, be it in terms of coordination, data sharing, policy inputs, or facilitating outreach to institutions and stakeholders. He reiterated the Department's commitment to strengthening student well-being and mental health frameworks within higher education, and affirmed that the Ministry is closely aligned with the objectives of the Task Force.

**ECI-RAHUL GANDHI CLAIMS**

Election Commission has rejected the claims made by Congress leader and Leader of Opposition in Lok Sabha Rahul Gandhi over vote theft. The Commission asked Mr Gandhi to either sign the declaration on issues he raised during the press conference which he believes is true or else apologise to the nation. In a social media post, the ECI said that if Mr Gandhi does not sign the Declaration, it would mean that he does not believe in his analysis and he is making absurd allegations. The poll body further clarified that during preparation of Electoral Roll in Lok Sabha elections 2024, hardly any appeals were filed by Congress across all 36 States and Union Territories under the Representation of the People Act. The Commission mentioned that many such allegations are being made by Mr Rahul Gandhi, though no written complaint ever being submitted by

him. The poll body said, in the past as well, he has never personally sent a self-signed letter to the Commission. Highlighting the Maharashtra election issue raised by Mr Gandhi in December 2024, the ECI said that it has issued reply in December last year which is publicly available on Commission's website but Mr Gandhi claims that ECI never responded.

## IMD-WEATHER

India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over Arunachal Pradesh tomorrow. Heavy rainfall accompanied by thunderstorms and lightning is also expected over Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad, Uttarakhand, Uttar Pradesh, Odisha, Sub Himalayan West Bengal, Andhra Pradesh, Telangana, Tamil Nadu and Puducherry tomorrow. The IMD said that parts of Northeast India including Assam, Sikkim and Meghalaya are expected to witness heavy rainfall for the next three to four days. The weather department also forecast thunderstorm accompanied by lightning over Konkan and Goa, Madhya Pradesh, Maharashtra, Chhattisgarh, East Rajasthan, Interior Karnataka and Jharkhand tomorrow.

## PREZ-RAKHI WISH

President Droupadi Murmu has greeted citizens on the eve of Raksha Bandhan. In her message, the President highligted that the holy festival of Raksha Bandhan signifies the unique bond of love and trust between brothers and sisters. She said that this festival promotes harmony and spirit of unity in the society. President Murmu noted that this occasion is also an opportunity to preserve India's rich cultural heritage and moral values and it strengthens everyone's determination to protect the rights of women and respect them. She urged people to pledge to build a prosperous country where every woman feels safe and can actively contribute to the development of the nation.

**CABINET BRIEFING**

The government has approved the continuation of targeted subsidies for Pradhan Mantri Ujjwala Yojana consumers for the year 2025-26 with the estimated cost of over 12 thousand crore rupees. Briefing media in New Delhi today about the Cabinet decision taken under the chairmanship of Prime Minister Narendra Modi, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, over 10 crore 33 lakh households have been benefited under the scheme. The government will provide a targeted subsidy of 300 rupees per 14.2 kilogram cylinder for up to nine refills per year.

**(S/B- Ashwini Vaishnaw)**

**REV. PM-PUTIN**

Prime Minister Narendra Modi today had a detailed conversation with Russian President Vladimir Putin. Mr Putin briefed Mr. Modi on the latest developments concerning Ukraine. While thanking President Putin for his detailed assessment, the Prime Minister reiterated India’s consistent position for peaceful resolution of the conflict. Both leaders also reviewed the progress in the bilateral agenda and reaffirmed the commitment to further deepen the India-Russia Special and Privileged Strategic Partnership. Mr Modi invited President Putin to India later this year for the 23rd India-Russia Annual Summit